# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 17 జూన్ 2025 | ■ 13 పేజీలు


## సీఎంను కలిసిన ఎమ్మెల్యే దంపతులు

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం**



**ఉట్నూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** తన జన్మదినం సందర్భంగా సోమవారం ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తన సతీమణి వెడ్మ దృపత, ఇద్దరు పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి వారిని ఆశీర్వదించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఖానాపూర్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

■ ఉట్నూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకొన్నారు. జన్మదిన వేడుకలను పండుగలా జరుపుకొన్నారు. ఉట్నూర్ పట్టణంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ హాజరై కేక్ కట్ చేశారు. సిరికొండ, ఉట్నూర్, ఇంద్రవెల్లి, జన్నారం మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. బొకేలకు బదులు నోట్ బుక్కులు, పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మాట్లాడుతు నేటి నుంచి నియోజకవర్గంలో కొత్త ఒరవడితో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి అభివృద్ధి సాధిద్దామని అన్నారు. నియోజకవర్గంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రజాప్రభుత్వం పథకాలు అమలు పరుస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లో తీసుకెళ్లాలని సూచించారు. కార్యకర్తలు కష్టపడి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటలని అన్నారు. కార్యక్రమంలో జైనూర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీల చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









7



### కాళేశ్వరం వెళ్లి వస్తూ..

## కానరాని లోకాలకు

- ■ రోడ్డు ప్రమాదంలో అమ్మమ్మ మనుమడు దుర్మరణం ■ మనుమరాలి పరిస్థితి విషమం
- ■ కూతురు, అల్లుడికి తీవ్ర గాయాలు ■ బీర్సాయిపేట గండి వద్ద చెట్టును ఢీకొన్న కారు

## గోదావరిలో బోటింగ్ బంద్

- ■ బాసరలో జరిగిన ఘటన దృష్ట్యా బోటింగ్ నిలిపివేత
- ■ వర్షాకాలంలో పర్యాటక పడవలపై నిషేధం
- ■ తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు అమలు ■ ఆర్డీవో కోమల్ రెడ్డి



3



### పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా

## మొక్కలు నాటాలి

జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు.



# రైతు నేస్తంతో రైతులకు మరింత చేరువలో ప్రభుత్వం

- 9 రోజులలో రైతుభరోసా ద్వారా రైతుల ఖాతాలలో నగదు జమ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మంచిర్యాల, జూన్ 16 (ప్రభాత సమాచారం)** రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు మరింత చేరువ అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని ప్రొ॥జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి, శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వర్చువల్ విధానం ద్వారా రైతు నేస్తం - రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 1 వేయి 31 రైతు వేదికలను రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అనుసంధానం జరిగిందని, ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రాష్ట్రంలోని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు వ్యవసాయ సాగులో అవసరమైన మెళకవలను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై వ్యవసాయంలో సాంకేతిక వినియోగంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని 1 కోటి 49 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యభూములకు సంబంధించిన 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అర్హులైన రైతులందరికీ ఒకేసారి రైతుభరోసా అందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, నిరుపేద రేషన్కార్డుదారులకు సన్నబియ్యం అందించేందుకు వ్యవసాయ సాగులో సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతులను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఒక సంవత్సరంలో 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, రైతులు పండించిన సన్నరకం వడ్లు బియ్యంగా మారి నిరుపేదల కడుపు నింపుతున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు అందిస్తున్నామని, అన్ని రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని అన్నారు. 18 నెలల కాలంలో వ్యవసారంగంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతు రుణమాఫీ, పంట కొనుగోలు, సన్నరకం వడ్లకు బోనస్ లలో మొత్తంగా 1 లక్షా 1 వేయి 788 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, పామాయిల్ పంట సాగును ప్రోత్సహించడం జరుగుతుందని, పంట సాగులో సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసి ఆరోగ్యకరమైన పంట దిగుబడితో ప్రజల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తూ అవసరమైన పనిముట్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సాంకేతిక నైపుణ్యాన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, తద్వారా ఉచిత విద్యుత్ అందడంతో పాటు మహిళలకు అదనపు ఆదాయం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయంపై పూర్తి అవగాహన గల రైతులతో గ్రామాలలో సభలు నిర్వహించి రైతులకు మెళకువలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, వరితో పాటు లాభదాయకమైన పంటలు సాగు చేయడం, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను జిల్లాలో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. రైతు నేస్తం ద్వారా రైతులకు పంట సాగులో మెళకువలు అందించడం జరుగుతుందని, భూసారానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంట వివరాలు తెలుస్తాయని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, హాజీపూర్ తహశిల్దార్ శ్రీనివాస్ రావు దేశపాండే, మండల వ్యవసాయ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మముని, ఆత్మ చైర్మన్ మురళి, సంచాలకులు కుమార్ యాదవ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామారావు, అభ్యుదయ రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్లు, న్యాయవాదులు, రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు సిగ్గుచేటు

## డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఆగ్రహం



**ఆదిలాబాద్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రజలకు అన్ని విధాలా న్యాయం చేసేలా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. గత పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ఏం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోందని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ... మాజీ మంత్రి జోగు రామన్న చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్ఎస్ పాలనలో లక్షల కోట్లు అప్పు మిగిల్చడం తప్ప అభివృద్ధి లేదన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణంతో పాటు మహిళలకు ఉచిత బస్సు, రెండు వందల యూనిట్ల కరెంటు ఫ్రీ ఇస్తున్నామని తెలిపారు. మరోవైపు కేంద్రం గ్యాస్ ధరలను పెంచి పేదవాళ్లను మోసం చేస్తే తమ ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలెండర్‌ను ఇస్తుందని, రూ.21వేల కోట్ల రుణ మాఫీ చేసినా విమర్శలు మాత్రం చేస్తున్నారన్నారు.త్వరలోనే జొన్నకొనుగోళ్లకు సం బంధించి నిధులు విడుదల కానున్నాయన్నారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్, మైనారిటీ నాయకులు ఎం.ఏ షకీల్, శంకరయ్య, దాసరి ఆశన్న, దొగ్గలి రాజేశ్వర్, పోతా రెడ్డి, ఎల్మ రామ్ రెడ్డి,సంతోష్, ఎల్చల్వార్ సురేందర్, అంజద్ ఖాన్, అశోక్ పాల్గొన్నారు.



## ప్రజావాణికి 104 దరఖాస్తులు

**ఆదిలాబాద్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించి ఆయా శాఖలకు సంబంధించిన సంబంధిత అధికారులకు వివిధ సమస్యల పై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. సీఎం ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వచ్చే వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీవో వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదిన వేడుకలు

**సిరికొండ, జూన్ 16 (ప్రభాత సమాచారం)** సిరికొండ మండల కేంద్రంలోని గ్రామాలను అభివృద్ధి పరుస్తూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమస్యలను పరిష్కరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెంటన్న, ఏక్బల్, రోహిదాస్, విజయ్ కుమార్, సూర్యకాంత్, చందు అన్నారు. సోమవారం సిరికొండ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జన్మదినం సందర్భంగా పార్టీ నాయ కులు, పార్టీ అభిమానులు పార్టీ కార్యకర్తలతో పాటు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇచ్చోడ మండలంలోనూ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

## సింగరేణి సంస్థ డైరెక్టర్ (పా)గా గౌతమ్ పొట్రు బాధ్యతలు స్వీకరణ

**కోల్‌బెల్ట్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** సింగరేణి సంస్థలో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా) గా నియమితులైన గౌతమ్ పొట్రు, ఐఏఎస్ సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరెక్టర్(పా) ఛాంబర్ లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) సూర్యనారాయణ, డైరెక్టర్, కే.వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ కవితా




నాయుడు ఐఆర్, పిఎం వింగ్, ఈఆర్‌పి సూపర్ బజార్ ల అధికారులతో డిపార్ట్మెంట్ల వారీగా వారు నిర్వర్తించే పనులపై వివరాలను సమీక్షించారు. కార్యక్రమంలో జిఎం (పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిట్ట్ నికోలస్, జిఎం (పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్, హెచ్‌ఓడి ఈఈ సెల్ ఎండి సూపర్ బజార్ మురళీధర్, ఏజిఎం(పర్సనల్) పిఎం వింగ్ రాజేంద్ర ప్రసాద్, డిజిఎం (పర్సనల్) ఐఆర్ వింగ్ అజయ్ కుమార్ ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, జూన్ 16 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పి.జి.టి. (బోటనీ) పోస్టును గంటల ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బుచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పి.జి. కలిగి ఉండి బి.ఈడి.లో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 19వ తేదీలోగా విద్యార్హత పత్రాలతో ఆదర్శ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా

# వంద శాతం మొక్కలు నాటాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** జిల్లాలో పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వన మహోత్సవం జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విరివిగా పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది జిల్లాలో మొత్తం 69,55,268 మొక్కల నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఇప్పటికే అన్ని శాఖలకు టార్గెట్‌లు కేటాయించామని, ప్రతి శాఖ లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లు, పాఠశాలలు, కార్యాలయాలు, రహదారుల ఇరువైపులా, ఇరిగేషన్ కాలువల వెంబడి ఖాళీ ప్రదేశాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటేందుకు ముందస్తు చర్యలు తీసుకొని, సమీప నర్సరీల నుంచి అవసరమైన మొక్కలు సమకూర్చుకోవాలి అన్నారు. నాటిన ప్రతి మొక్కకు కంచె లేదా ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి వారం బుధవారం, శుక్రవారం రోజుల్లో మన ఊరూ - మన పచ్చదనం ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో భాగంగా 8089 ఇళ్లకు ఆమోదం లభించిందని తెలిపారు. త్వరితగతిన మార్కౌట్ పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు వందశాతం యూనిఫాంలు పంపిణీ చేయాలని, ప్రతి విద్యార్థి యూనిఫాంలోనే స్కూల్‌కు హాజరు కావాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, డ్రైడే యాక్టివిటీలు నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా అటవీ సంరక్షణ అధికారి నాగిని బాను, ఆర్డీఓ రత్న కళ్యాణి పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ముథోల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** దేగాం గ్రామానికి చెందిన ఒడ్డె రమేష్ ప్రేమల దంపతుల కుమారుడు సాత్విక్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. రెండు సంవత్సరాలుగా ఆస్పత్రుల్లో చికిత్స చేయించి, రూ.15 లక్షల వరకు ఖర్చు చేశారు. చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో బాధితులు తమను ఆదుకోవాలని కోరారు. మానవత్వంతో గ్రామానికి చెందిన నాయకురాలు సిరం సుష్మరెడ్డి దాతల సహకారాన్ని కోరారు.రూ.54 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. వీరితో పాటు గ్రామంతో పాటు ఆయా గ్రామానికి చెందిన ప్రజలు తోచినంత ఇచ్చారు. ఆమె మానవ త్వంతో ముందుకు వచ్చిన దాతలకు కృతజ్ఞతలు చెప్పారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**జన్నారం, జూన్ 16 (ప్రభాత సమాచారం)** ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఇందన్పల్లి ఎస్ఆర్ ఓ కారం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రేంజ్ కార్యాలయం చుట్టూ పరిసరాలను శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి పారేశారు. ఇళ్ల చుట్టూ మురికి నీరు చేరకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. నీటినిల్వతో ఈగలు, దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తాయన్నారు. ఎఫ్ ఎస్ఓలు ఎఫ్‌బీవోలు, బేస్ క్యాంప్ సిబ్బంది, అటవీ అధికారులు పాల్గొన్నారు.



# గోదావరిలో ఇక నుంచి బోటింగ్ బంద్



**బాసరలో జరిగిన ఘటన దృష్ట్యా బోటింగ్ నిలిపివేత**
**వర్షాకాలంలో పర్యాటక పడవలపై నిషేధం**
**తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు అమలు**
**భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి**

**ముథోల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా బాసరలో గోదావరిలో పడవల ప్రయాణం నిలిపివేయాలని భైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో పడవలు గోదావరీ గాట్ వద్ద ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆదివారం ఉదయం ఒకే కుటుంబానిక చెందిన ఐదుగురు ప్రమాదవసాత్తు మరణించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్డీవో తెలిపారు. గోదావరిలో వర్షాకాలంలో పర్యాటక పడవలుపై నిషేధం విధించారు. ఈ విషయంలో పడవల నిర్వాహకులు అలసత్వం వహిస్తే తీవ్రంగా పరిగణిసస్తామని అన్నారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు, ఈ ఆదేశాలు తక్షణమే అమల్లో ఉంటాయని ఆర్డీఓ పేర్కొన్నారు.

"ఆదివారం బాసరలో జరిగిన ఘటన దృష్ట్యా పడవ ప్రయాణాలను నిలిపివేస్తున్నాం. వర్షాకాలంలో పర్యాటక పడవలపై నిషేధం అమల్లో ఉంటుంది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఆంక్షలు అమల్లో ఉంటాయి."
**-కోమల్‌రెడ్డి, భైంసా ఆర్డీవో**

**పుణ్యస్నానాలకు వచ్చి :** ఆదివారం 18 మంది కుటుంబ సభ్యులు గోదావరిలో పుణ్యస్నానాలకు వచ్చారు. అమ్మవారి దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేయడానికి బోటుపై నది మధ్యలోకి వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు స్నానం చేస్తూ నీట మునిగి మృతి చెందారు. మృతులంతా హైదరాబాద్ బేగంబజార్?కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

**లైఫ్ జాకెట్ కిట్లు ఉంటేనే :** ఎమ్మెల్యే రామారావు పటేల్, బీజేపీ నాయకులు బాసరలోని గోదావరి వద్ద ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం జరిగిన ఘటన గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నది వద్ద ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని ఆరా తీశారు.

**ప్రమాదాలకు అడ్డా :** గోదావరి ప్రమాదాలకు అడ్డాగా మారిందని గ్రామస్తులు అన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో కూడా తగిన చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వమైనా చర్యలు చేపడితే బాగుంటుందని అనుకునేలోపే ఇలాంటి ప్రమాదం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు దేవాదాయశాఖ మంత్రి ఒక్కసారైన బాసర పుణ్యక్షేత్రన్ని సందర్శించలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

**మంచిర్యాల, జూన్ 16 (ప్రభాత సమాచారం)** ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగాను కొంత సమయం కేటాయించుకోవాలని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, అధికారులతో కలిసి ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు నిత్యం యోగా కొరకు కొంత సమయం కేటాయించుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో



జిల్లాలోని 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య శాలలు, ఆసుపత్రులలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో నిర్వహించే యోగా దినోత్సవంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ వైద్యాధికారి డా॥పద్మజ, వైద్యాధికారులు, డా॥ మేఘన, ప్రోగ్రాం అధికారి కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**బెజ్జూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** బెజ్జూరు మండలంలోని లబ్ధిదారులకు సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని కొలనుపాక శశిధర్, కజ్జకారి అఖిల, పేదం శివరాం, శంకరయ్య, శంభు నారాయణ, పార్వతిలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకొని ఎమ్మెల్యే ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు జాడి దిగంబర్, వస్సీఖాన్, కొరితే తిరుపతి, అన్నారం తిరుపతి, సామల తిరుపతి తదితరులున్నారు.



# ప్రభుత్వ పాఠశాల గేటుకు తాళం



**జిల్లా విద్యాశాఖాధికారి సూచనల మేరకు పరిస్థితిని చక్కదిద్దిన మండల విద్యాధికారి**

ఖానాపూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో రూ.40 లక్షల వ్యయంతో పాఠశాల మరమ్మతులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ కు బిల్లులు రాలేదని ప్రభుత్వ పాఠశాల గేటుకు తాళం వేసిన ఘటన నిర్మల్ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని రాజుర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సోమవారం కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాస్ బడి గేటుకు తాళం వేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను లోనికి వెళ్లకుండా గేటు దగ్గర కూర్చొని పెట్రోల్‌తో నిరసన చేపట్టాడు. కాంట్రాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అప్పులు చేసి, పెట్టుబడి పెట్టి పాఠశాలలో ఫ్యాన్లు, ట్యూబులైట్లు, పూర్తి మరమ్మతులు చేసిన ఇంతవరకు బిల్లులు రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఒడి పేరుపై నిధులను మార్పుతూ బిల్లులు ఇవ్వడం లేదని, అందుకే పాఠశాలకు తాళం వేశాను అని ఆయన తెలిపారు. అప్పులు ఇచ్చిన వారు రోజు బాకీలు కట్టమని వేధిస్తున్నారని, ఊరిలో ఉండడానికి భయంగా ఉందన్నారు. ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని ఆయన వాపోయారు. ఈ ఘటన తెలిసిన వెంటనే పెంబి ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి ఆయనను మెప్పించి ఎట్టకేలకు బడి గేట్ తెరిపించారు.

---



## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు**

జైనూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 1031 రైతు వేదికల ద్వారా రైతు నేస్తం కార్యక్రమము ఏర్పాటు చేసి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో భాగంగా సోమవారం సిర్పూర్ యూ మండలంలోని మహాగం రైతు వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గం ముఖాముఖిగా రైతులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వానాకాలం రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం ఒకే దఫా 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, రైతులకు సన్న బియ్యం పై క్వింటాకు 500 రూపాయల బోనస్, సబ్సిడీ విత్తనాలు, ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నదన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, ఏవో, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్, సర్మేడి ఆనంద్ రావు, రాజేశ్వర్ పాల్గొన్నారు.



---

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో ఆలసత్వం వద్దు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే వానకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పుట్టినరోజు వేడుకలు



జన్నారం, జూన్ 16 (ప్రభాత సమాచారం)
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పుట్టినరోజు వేడుకలను జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్ఆర్ బంకట్ హాల్లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికే లేకుండా ఉన్న సమయాల్లో ఆ పార్టీ నుంచి 30 సంవత్సరాల చరిత్రను తిరగరాసి ఖానాపూర్ ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్ గెలిచారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తను ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

---



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మందమర్రి, జూన్ 16 (ప్రభాత సమాచారం)
అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో సోమవారం యోగా దినోత్సవం పురస్కరించుకొని ఏరియా జీఎం దేవేందర్ యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మానవులు తమ దైనందిన జీవితంలో ప్రతి రోజూ ఒక గంట సమయాన్ని యోగాకు కేటాయించి యోగ సాధన చేయాలని తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యంగా ఉంటేనే ఇమ్యూనిటీ పెరగడంతోపాటు ఇన్ఫెక్షన్స్ సోకకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు.

## భూభారతితో సమ్యల పరిష్కారం



రామకృష్ణాపూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
భూసమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై పరిష్కారం జరుగుతుందని మందమర్రి తహసీల్దార్ సతీష్ అన్నారు. సోమవారం క్యాతన్ పల్లి పురపాలకం 5వ వార్డు అమరవాదిలో తహసీల్దార్ సతీష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అలాగే భూసమస్యలను త్వరగా పరిష్కరిస్తామని అన్నారు.

## క్రీడా పాఠశాలల ప్రవేశాలకు క్రీడా పోటీలు

మందమర్రి, జూన్ 16 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలోని ఆదిలాబాద్, హాకీంపేట్, కరీంనగర్, ప్రభుత్వ క్రీడ పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయి క్రీడా పోటీలను ఈనెల 18న పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి దత్తుమూర్తి తెలిపారు. క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని. దరఖాస్తు ఫారం పోటీలు జరిగే రోజున వెంట తీసుకొని రావాలని సూచించారు.

---

# విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు సాధించాలి



నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
అంగన్వాడీ పిల్లలను ఒకటో తరగతిలో నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త ప్రవీణ్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన నిర్మల్‌లోని ఎంపీపీఎస్ శాంతినగర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు వివరాలు, హాజరు వివరాలు పరిశీలించారు. పాఠశాలలో మొత్తం 95 మందికి గాను 66 మంది హాజరు అయ్యారన్నారు. అంగన్వాడీలోని 5o వయసు గల పిల్లలందరిని గుర్తించి, 1వ తరగతిలో నమోదు చేయాలన్నారు. ఇదివరకే నమోదు చేశామని ప్రధానోపాధ్యాయులు తెలపడం జరిగింది. అలాగే బడిబాటలో భాగంగా పాఠశాలలోని విద్యార్థుల ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులందరికీ ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యాయురాలు లావణ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మందమర్రి మండలంలో గుడుంబా అరికట్టాలని కలెక్టర్‌కు వినతి



**మందమర్రి, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గ్రామాలలో గుడుంబా, మద్యం విచ్చలవిడిగా సరఫరా జరుగుతుందని వెంటనే అరికట్టాలని బీజేపీ నాయకులు వంజరి వెంకటేష్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గుడుంబా అమ్మకాలు అధికమయ్యాయని , అనేక మంది గుడుంబాకు బానిస కావడంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుడుంబా సేవించి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఫిర్యాదు చేశారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయని, పిల్లల పోషణ తల్లికి భారం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గుడుంబా తయారీదారుల మీద పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం, గుడుంబా వ్యాపారులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో గుడుంబా అమ్మకాలు నిలిచిపోయాయని అన్నారు. కొంతమంది ముఠాగా ఏర్పడి గుడుంబాను గ్రామాలకు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి గుడుంబా తయారు చేసే గ్రామాలకు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



### ఖానాపూర్ నియోజకవర్గ
## అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జైనూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
జైనూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు మాట్లాడుతూ.. ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అని కొనియాడారు. నిరంతరం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపిస్తున్న వ్యక్తి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంద్ర శేకు, ఆత్రం విశ్వనాథ్ రావు, బుజంగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, మాజీ వైస్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపెల్లి, తాండ్రకు బస్సు సర్వీసు



**నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
వివిధ గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు సోమవారం నుండి నిర్మల్ మండలంలోని మేడిపల్లి మాముడ మండలం నుండి తాండ్ర వరకు బస్సు సర్వీసు ప్రారంభించినట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు. ఈ బస్సు సర్వీసు అనంతపేట, నీలాయిపేట, మేడిపెల్లి,బూర్గుపెల్లి, మొండిగుట్ట, తాండ్ర గ్రామాలకు పల్లెవెలుగు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ బస్సు నిర్మల్ నుండి ఉదయం 07.20 బయలుదేరి 08.05 తాండ్రకు చేరుకుంటుంది. తిరిగి 08.20 తాండ్రనుండి బయలుదేరి 09.05 నిర్మల్ చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం నిర్మల్ నుండి 04.50 తాండ్ర వెళుతుంది. ఈ సదవకాశాన్ని గ్రామ ప్రజలు, విద్యార్థులు సద్వినియోగపరచు కొని సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.



## అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**జన్నారం, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
అగ్నిమాపక సిబ్బంది విధులలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎం.భగవాన్ రెడ్డి సూచించారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ సిబ్బందికి పలు సూచన చేశారు. అగ్నిమాపక వాహనాలు, పరికరాలు పనిచేసేలా సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### విద్యాశాఖ నూతన అసిస్టెంట్
## డైరెక్టర్‌గా విజయలక్ష్మి



**నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విజయలక్ష్మి డీఈవో సమక్షంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయలక్ష్మి గద్వాల జిల్లాలో సూపరింటెండెంట్‌గా పనిచేసి, పదోన్నతిపై నిర్మల్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ పర్యవేక్షకులు వెంకటరమణ, శ్రావణి, సమన్వయకర్తలు సలోమికరుణ, రాజేశ్వర్, లింబాద్రి, సీనియర్ నాయకులు పోశెట్టి, మహేశ్వర్, మాధురి, జూనియర్ సహాయకులు కృష్ణవేణి, ప్రసన్న విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం



**బెల్లంపల్లి, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కటకం అంజయ్య తెలిపారు. సోమవారం కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఫలితాలు సాధించినందుకు అభినందిస్తూ తయారు చేసిన వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. గత ఏడాది జిల్లాలోనే అత్యధిక అడ్మిషన్లు చేసిన కళాశాల ఈ ఏడాది కూడా అదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఇసీ తెలుగు మీడియం, ఆంగ్లం మీడియం, ఒకేషనల్ గ్రూప్ ఎంపీహెచ్ డబ్ల్యూ (మహిళ) ఎంఎల్టీ, సీఎస్, ఓఎ గ్రూప్‌ల్లో అధునాతన పద్ధతిలో ప్రత్యేక బోధన జరుగుతుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు హాస్టల్ వసతి, దూర ప్రాంత విద్యార్థులకు ఆర్టీసీ బస్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. ప్రాక్టికల్ ల్యాబ్, ఆర్వోఆర్ ప్లాంట్ ద్వారా శుద్ధమైన నీరు, అనుభవజ్ఞులైన లెక్చరర్లచే విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తుందని తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**ముథోల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
బాసరలోని మైలాపూర్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మమ్మాయి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారంలోపే బేస్మెంట్ లెవెల్ డబ్బులు పడతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం






### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
రైతుల సంక్షేమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి రైతునేస్తం కేంద్రాలు కీలకంగా పనిచేయనున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిర్మల్ గ్రామీణ మండలంలోని చిట్యాల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. పంటల సాగు, పెట్టుబడులపై వచ్చే భారం తగ్గించేందుకు రైతు భరోసా పథకాన్ని నేటి నుంచే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లకు అనుమతులు మంజూరు చేశామని, గృహ నిర్మాణానికి సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు తక్షణమే అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు జరుగు తున్నాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివాదాస్పద భూములపై స్పష్టత ఇవ్వడంలో ఈ సదస్సులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా స్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

### వీహెచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు
## తెలిపిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేసిన హనుమంతరావు అని కొనియాడారు. ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మన్నలను పొందిన ఏకైక నాయకుడు హనుమంతరావు అని అన్నారు.



## విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని నారాయణ విద్యా సంస్థలు ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్నాయని, అక్రమ అడ్మిషన్లతో విద్యార్థులను మోసం చేస్తున్నాయని యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆరోపించింది. జిల్లా విద్యా శాఖ అధికారికి సమర్పించిన వినతిలో సంస్థలు ప్రభుత్వ జీవో లేకుండా తప్పుదోవ పట్టిస్తూ, విద్యా చట్టాలకు విరుద్ధంగా యూనిఫాం, పుస్తకాలు, అమ్ముతున్నాయని పేర్కొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఆసిఫాబాద్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికా రుల సమన్వయంతో త్వరగా పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రెబ్బెన మండలం ఎడవెల్లికి చెందిన దల్లి తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. పెంచికలపేట మండ లం చెడ్వాయి గ్రామానికి చెందిన రాజయ్య తాను దివ్యాంగుడినని తనకు మూడు చక్రాల బండి మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ మండలం నజ్రుల్‌నగర్ -2కు చెందిన సుమ మల్లిక, వాంకిడి మండలం జైత్‌పూర్‌కు చెందిన వెంకట్రావు, రెబ్బెన మండ లం జక్కులపల్లికి చెందిన కూలీలు తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహెగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన షెడ్యూల్ తెగలు, పర్ధాన్ కులమకు చెందిన రైతులు తాము సాగు చేసిన భూమిని ఇతరులు ఆక్రమించారని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన పార్వతి తనకు తాటిపల్లి శివారులో దళిత బస్తీలో వచ్చిన భూమిని కొల తలు చేసి హద్దులు నిర్ణయించాలని, ఆసిఫాబా ద్ పట్టణంలోని జన్కాపూర్‌కు చెందిన అమీనా బేగం తన భర్త మరణించినందు తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాల ని దరఖాస్తు అందజేశారు. మంచిర్యా ల జిల్లా బెల్లంపల్లికి చెందిన సుశీల రెబ్బెన మండలం నేర్పల్లి శివారులోని సర్వే నెం.32/1, 37/1లో 2.30 ఎకరాల భూమిని కొంత మంది ఆక్ర మించుకున్నారని వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని విన్న వించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన స మావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వన మహోా త్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్దేశిం చిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, 51 లక్షల మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీల్లో నర్సరీలు, అటవీ శాఖ నర్సరీల్లో లక్ష్య సాధనకు అనుగుణంగా మొక్క లు అందుబాటులో ఉన్నాయని అధికారులు సమన్వయంతో కృషి చేసి లక్ష సాధన దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



### ప్రైవేట్ కళాశాలలో జర్నలిస్టుల

## పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి

ఆసిఫాబాద్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు జూనియర్ కళాశాలలో 50 శాతం ఫీజు రాయితీని కల్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో డీఐఈఓ కళ్యాణిను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. సంగారెడ్డిలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలో జర్నలిస్టు పిల్లలకు 50 శాతం రాయితీ కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , టీయుడబ్ల్యూజే నాయకుడు నగరారే తారు, రాధాకృష్ణా చారి, ఏజస్ పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి సాయం



కాసిపేట, జూన్ 16 (ప్రభాత సమాచారం)
తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచారు తనతో పదో తరగతి చదివిన స్నేహితులు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కాసిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన గోపి సందీప్ కుమార్ గత నెలలో మృతి చెందాడు. దీంతో నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసిన రూ. 20 వేల నగదును మృతి చెందిన స్నేహితుడి కూతురుపై సుకన్య జమ చేశారు. అనంతరం హెచ్ఎం సాంబమూర్తి చేతుల మీదుగా అకౌంట్ ఖాతాను అందించారు. మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.

### ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా

## బాధితులకు ఆర్థిక సహాయం

ఖానాపూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జన్మదిన సందర్భంగా 8వ వార్డులో గల పేరుమల్ల వెంకటి అనే వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా ఆర్థిక సహాయం చేశారు. సోమవారం ఆయన ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి గోడ కూలిపోయి ఉండగా గమనించిన షౌకత్ పాషా ఇంటి నిర్మాణం కోసం 15 బస్తాల సిమెంట్ కొరకు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో నాయకులు ఎల్లప్పుడు ప్రజాసేవలో అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఇంద్రవెల్లి, జూన్ 16 (ప్రభాత సమాచారం)
వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్ అన్నారు. సోమవారం మండలంలోని పిట్టబోంగురం పీహెచ్‌సీలో నిర్వహించిన పీఎం జన్‌మన్ కార్యాక్రమంలో భాగంగా సంచార వైద్య వాహనం, ఐఈసీ వైద్య శిబిరాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిట్టబోంగురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డయేరియా నిర్మూలనకు45 రోజుల పాటు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు వచ్చే విరేచనాల నివారణకు వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఇంటింటికీ ఓఆర్ఎస్ ద్రావణం అందించాలన్నారు. వర్షకాలంలో పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని కోరారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### భారీ వర్షాల నేపథ్యంలో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
నేడు రేపు జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ తెలిపారు. వారు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకూడదని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని, చెరువులు కుంటల వద్దకు వెళ్లవద్దని సూచించారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఆసిఫాబాద్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
తిర్యాణి మండలంలోని మొర్రి గూడ గ్రామానికి చెందిన కుద్మెత దాదాజీ (58) సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. దాదాజీ గత కొంత కాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్యం చేయించుకునే స్తోమత లేక బాధతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## పెళ్లి పేరుతో మోసం..వ్యక్తి అరెస్టు

జన్నారం, జూన్ 16 (ప్రభాత సమాచారం)
ఓ మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన మండలం మందపల్లికి చెందిన మోతె అర్జున్ (21)ను పోలీసులు అరెస్టు చేశారు. సదరు బాలిక తల్లి తన కుమార్తె కనబడటం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ జరిపినట్లు ఎస్సై అనూష తెలిపారు. పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి శారీరకంగా వాడుకొని హైదరాబాద్‌కు తీసుకెళ్లిన ట్లు తెలిపారు. అనంతరం అర్జున్ పై కిడ్నాప్, లైంగికదాడి, పోక్సో సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుడిని లక్సెట్టిపేట కోర్టులో హాజరుపర్చ మన్నారు. జడ్జి నిందితునికి 14రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

# క్షుద్రపూజల కలకలం

బెల్లంపల్లి, జూన్ 16 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా కాసిపేటలో ఓ ఇంటి ముందు ముగ్గులు, నిమ్మకాయలు ఉండడంతో ఎవరో చేతబడి చేశారని ఆ కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలియడంతో గ్రామంలో కలక లం సృష్టించింది. గ్రామంలో ఇలాంటి సంఘ టనలు జరగడంతో గ్రామస్తులు కూడా ఒకింత భయాందోళనకు గురవుతున్నారు. కాసిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న సల్లూరి లక్ష్మి ఇంటి ముందు ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గులు వేసి, దానిపై నిమ్మకాయ పెట్టి, పసుపు, కుంకుమ లతో పూజలు చేశారు. ఆ పూజలను చేసిన కుంకుమ గోడలకు, తలుపులకు రాశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. ఇంట్లో పరిస్థితి బాగోలేక మరో గ్రామం నుంచి కాసిపేట వచ్చామని, ఇక్కడ కూడా తమపై కక్షతో చేతబడి చేస్తున్నారని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పూజలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల ని వారు పోలీసులను కోరారు. ఈ మేరకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



# రైతులకు అండగా ప్రభుత్వం



మందమర్రి, జూన్ 16 (ప్రభాత సమాచారం)
రాష్ట్రంలోని అన్నదాతలకు కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బాగంగా సోమవారం మండలంలోని శంకరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సండ్రోన్‌పల్లి, బోక్కలగుట్ట రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌ను మండల రైతులు వీక్షించారు. 2025 వానాకాలం రైతు భరోసా నిధుల విడుదల ప్రకటనను రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... రైతులు వరితో పాటు ఇతర ఆహార ధాన్యాల పంటలు సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభి వృద్ధి అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్ కుమార్, వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, ఉద్యానవనాధికారి కళ్యాణి, రైతులు కమల మనోహార్ రావు, ఎగుడ రాయమల్లు, భారథపు తిరుపతి, అన్నం మధునయ్య, కొట్రాంగ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదం

**రోడ్డు ప్రమాదంలో అమ్మమ్మ మనుమడు దుర్మరణం - మనుమరాలి పరిస్థితి విషమం**

**కూతురు, అల్లుడికి తీవ్ర గాయాలు- బీర్సాయిపేట గండి వద్ద చెట్టును ఢీకొన్న కారు**





**ఉట్నూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కారు బోల్తా పడి ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన ఉట్నూరు మండలంలో చోటు చేసుకుంది. ఉట్నూర్ మండలం బీర్సాయిపేట గండి వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఆదిలాబాద్ పట్టణం రిక్షా కాలనీకి చెందిన ఈర్ల రాజు కుటుంబ సభ్యులతో కలిసి బెల్లంపల్లి లోని తన బంధువులను కలిసేందుకు కారులో వెళ్లారు. ఆదిలాబాద్‌కు తిరుగు ప్రయాణంలో ఉట్నూర్ మండలం బీర్సాయిపేట గండి సమీపంలో వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో రాజు అత్తమ్మ విజయలక్ష్మి (55), రాజు కుమారుడు హరీష్ (16) అక్కడికక్కడే మృతి చెందగా, రాజుతో పాటు ఆయన భార్య సూచరిత, కూతురు ఆద్య (12) లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డవారిని ఉట్నూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. ఐతే ఆద్య (12) పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. మృతులతో పాటు గాయపడ్డ వారంతా ఒకే కుటుంబం వారు కావడంతో వారి కుటుంబంలో విషాదం నెలకొంది.

**మిన్నంటిన రోదనలు...**
జిల్లా కేంద్రానికి చెందిన అత్త, కూతురు, అల్లుడు, మనుమడు, మనుమరాలుతో కలసి దైవ దర్శనానికి వెళ్ళి వాస్తు గంటన్నర అయితే ఇంటికి చెరుకునే లోపు కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో అమ్మమ్మ, మనుమడు సంఘటన స్థలంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కన్నీరుము న్నీరుగా విలపించారు.

**ఎమ్మెల్యే పరామర్శ...**
రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రమాద విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన చికిత్సను అందించాలని ఎమ్మెల్యే సూచించారు.





## షెడ్లు వేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**కుభీర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
కుభీర్‌లోని ప్రభుత్వ దవాఖానాకు అనుకోని అక్రమంగా షెడ్లు వేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని విఠలేశ్వర ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మార్వో శివరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. మురికి కాలువలపై ప్రభుత్వ స్థలంలో షెడ్లు ఏర్పాటు చేయడంతో వర్షం కురిస్తే ఆలయం మురికి నీటితో నిండుతోందని, ఆసుపత్రి సైతం జలమయమవుతోందని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ పోస్టుకు ఆహ్వానం

**మంచిర్యాల, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ మోడల్ స్కూల్(ఆదర్శ పాఠశాల)లో ఖాళీగా ఉన్న పీజీటీ(బోటనీ) పోస్టునకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న సోమవారం తెలిపారు. గంటల ప్రాతిపదికన పని చేసేందుకు పీజీ ఉండి బీఎడ్ లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ నెల 19లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 20న మోడల్ స్కూల్ లో డెమో ఉంటుందని, ఎంపికైన వారికి నెలకు రూ. 18,200 వేతనం ఉంటుందని, మరింత సమాచారం కోసం 99490 15156లో సంప్రదించాలన్నారు.

## 18న చెన్నూరులో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశపరీక్ష

**చెన్నూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుత విద్యా సంవత్సరానికిగాను తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల మండలస్థాయి ప్రవేశ పరీక్షను ఈ నెల 18న చెన్నూరులో నిర్వహించనున్నారు. దీనిద్వారా హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు. బుధవారం ఉదయం 10 గంటలకు పోటీలను చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఈమేరకు ఎంఈవో రాధా కృష్ణమూర్తి, మండల ఇన్‌చార్జి వ్యాయామ ఉపాధ్యాయుడు ఫణి రాజా వెల్లడించారు. ఈ ప్రవేశపరీక్షలో పాల్గొనే విద్యార్థులు 2016 సెప్టెంబర్ 1 నుంచి 2017, సెప్టెంబర్ 31 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. అదేవిధంగా tgss.telangana.gov.in




వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకొని ప్రింట్ కాపీని తీసుకొని రావాలని కోరారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు

**దహెగాం, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దహెగాం-లగ్గాం రోడ్డు గుంతలు పడడంతో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మరమ్మతులు చేపట్టారు. ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం పర్యవేక్షణలో కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు ట్రాక్టర్లు, ఎక్స్‌కావేటర్ సహాయంతో గుంతల్లో మొరం పోసి చదును చేశారు. దీంతో ఈ రహదారి గుండా ప్రయాణించే బెజ్జూరు, దహెగాం, పెంచికలపేట మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎస్సై విక్రమ్, ఏఎస్సై ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ ఉత్తం, పోలీసులు పాల్గొన్నారు.





## మోదీ పాలనలో దేశం అభివృద్ధి

**మంచిర్యాల, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం మంచిర్యాలోని బీజేపీ కార్యాలయంలో 11 సంవత్సరాల మోదీ పాలన ఎగ్జిబిషన్ ప్రారంభించి మా ట్లాడారు. ఇన్నేళ్ల పాలనలో దేశం ప్రపంచం దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రధాని మోదీ రాక ముందు కాంగ్రెస్ పాలనలో దేశం అవినీతిలో కూరుకు పోయిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాక్‌కు మోదీ గట్టి బుద్ధి చె ప్పారన్నారు. ప్రధాని మోదీ వల్ల ప్రపంచ దేశాలన్నీ జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయన్నారు. ఈ సమావేశంలో సీని యర్ నాయకుడు వెరబెల్లి రఘునాథ్, నాయ కులు ఏమాజీ, వెంకటకృష్ణ, అశోక్, పురుషోత్తం, కృష్ణమూర్తి, పురుషోత్తం, అశోక్‌వర్ధన్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు, శ్రీకృష్ణదేవరాయలు, మల్లికార్జున్, రమేష్, పాల్గొన్నారు

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**బెజ్జూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
యోగా చేయడంతో సంపూర్ణ మైన ఆరోగ్యం లభిస్తుందని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. బెజ్జూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యోగ శిక్షకులు జనగామ లక్ష్మణ్ ఆధ్వర్యంలో యోగవాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ మోహన్ నాయక్, ఫార్మసిస్ట్ అశోక్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ జిల్లాల సుధాకర్ గౌడ్,అధికారులు పాల్గొన్నారు.



# పిడుగుపాటుపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలంలో పిడుగులు పడుతున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉం డాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించా రు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పిడుగు పాటుకు ఆరుగురు దుర్మరణం చెందిన నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించేందు కు పిడుగుపాటుల నుండి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమాచార శాఖ ఆధ్వ ర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులతో లఘు చిత్రంను రూపొందిం చారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లఘు చిత్రం సీడీ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కారు మబ్బులు కమ్ము కుని.. భారీ శబ్దాలతో ఉరుములు.. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు



వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పిడుగుపాటుకు ఎంతో మంది మనుషులు, ఎన్నో పశువులు మరణిస్తున్నాయ న్నారు. ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద, విద్యుత్ స్తంభాల వద్ద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నట్లు పలు ఘటనలతో తేటతెల్లమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీపీఆర్ఓ తిరుమల పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారానికి చర్యలు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జూన్ 16 (ప్రభాత సమాచారం)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పోషం సారంగపల్లి గ్రామ శివారులో తన తండ్రి పేరిట గల భూమిని సర్వే చేయించి భూ భారతి ఆన్ లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసి పట్టాదారు పాస పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరటి మల్లేష్ తన తల్లి లేబర్ కార్డు కలిగి ఉండి అనారోగ్య కారణంగా మరణించిందని, తన తల్లికి సంబంధించిన ఉపాధి కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన ముల్కల్ల ప్రభాకర్ కొనకల్ గ్రామ శివారులోని ఊర చెరువు భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన నూతి శ్రీహరి తనకు సదరం మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన లగిశెట్టి కమలాకర్ తనకు వారసత్వంగా సంక్రమించిన గ్రామ శివారులోని భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున భూమి కొలతలు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పరకాల అపర్ణ కె. కె. ఓపెన్ కాస్ట్ లో ఆర్ అండ్ ఆర్ దుబ్బగూడెం, పెద్దనపల్లి శివారులో నిర్వాసితులకు కేటాయించిన ప్లాటు, ప్యాకేజీలో అర్హత గల తనకు వర్తింపజేయలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్దు గ్రామానికి చెందిన మేడం వజ్రమ్మ ఒంటరి మహిళ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర గోదావరి వద్ద నిషేధాజ్ఞలు అమలు



**ముథోల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా శ్రీ సరస్వతి మాత ఆలయం వద్ద గోదావరిలో రాజస్థాన్ కుటుంబం చెందిన ఐదుగురు యువకులు నీటిలో మృతిచెంది న ఘటన నేపథ్యంలో సోమవారం అధికారులు దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిల బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి ఆలయ అధికారు లు రెవెన్యూ సిబ్బంది సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. గోదావరిలో బోటు షికారాన్ని రద్దు చేశా రు. పుష్కర గట్ల వద్ద ఇనుపంచలు ఏర్పాటు చేయాలని ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి గస్తీ బృందాన్ని పెంచాలని నిర్ణయించారు. పుష్కర గట్ల వద్ద పోలీస్ సిబ్బందిని అదనం గా నియమించాలని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బోటు యజమానులతో సమావేశం నిర్వహించి భక్తులను గోదా వరిలోనికి షికారు కోసం తీసుకెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు సిబ్బంది ఉన్నారు.



# జీవో 49ను రద్దు చేయాలి

**సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**

**ఆసిఫాబాద్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** టైగర్ కన్జర్వేషన్ రిజర్వు ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో నంబర్ 49ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు డిమాండ్ చేశారు. గిరిజనుల కు, గిరిజనేతరులకు నష్టం వాటిల్లే జీవో నంబర్ 49ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పార్టీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, సీనియర్ నాయ కులు అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్‌తో కలిసి జీవో ప్రతులను దహనం చేశారు. అనంతరం మీడియా సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎలాంటి సంప్ర దింపులు లేకుండా ఏక పక్షంగా ప్రజాప్రతినిధు లకు సమాచారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 49ను తీసుకు వచ్చి జిల్లాలోని గిరిజనులకు, గిరిజనేతరులకు, రైతులుకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆసిఫాబా ద్, సిర్పూర్ నియోజక వర్గాల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా ప్రకటించ డంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతుందన్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ రోడ్లకు కనీసం మరమ్మతులు కరువయ్యాయని, కన్జర్వేషన్ రిజ ర్వు పేరిట అటవీ అనుమతులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. జీవో నంబర్ 49పై ఆదివాసులు ఆందోళన చేస్తుంటే గిరిజన మంత్రి సీతక్క సంప్రదించకపోవడం అన్యాయమన్నారు. జీవో నంబర్ 49ను ప్రభుత్వం రద్దు చేసేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

# ఒక గుడ్డులో మూడు సొనలు

**నర్సాపూర్ (జి), జూన్ 16 (ప్రభాత సమాచారం)** నర్సాపూర్ జి మండల కేంద్రంలో సోమవారం ఓకే గుడ్డులో మూడు సొనలు రావడంతో గ్రామస్తులు ఆచార్యానికి లోనయ్యారు. ఈ విషయమై స్థానిక వెటర్నరీ వైద్యుడు ముక్తార్‌ను సంప్రదించగా జెనెటిక్ ప్రాబ్లమ్స్ వల్ల లక్షల్లో ఒక గుడ్డుకు ఇలా 3 సొనలు వస్తాయని దీనిని ట్రిబుల్ యోగ్ అంటారన్నారు.



# బాసరలో భక్తుల రక్షణకు చర్యలు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రామారావు పటేల్**

**ముథోల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** బాసర గోదావరి వద్ద భక్తులకు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాసర గోదావరి సందర్శించిన ఆయన ఐదు గురు యువకులు మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించి తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఇంతకంచలు ఏర్పాటు చేయాలని పోలీస్ గస్తీని పెంచాలని, భక్తులకు సూచనలు సలహాలు అందిం చాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కోమల్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

**రక్షణ చర్యలు చేపట్టాలి ఎమ్మెల్యే రామారావు పటేల్**

బాసర గోదావరి వద్ద భక్తులకు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని ముథోల్



ఎమ్మెల్యే రామారావు పటేల్ అధికారులను ఆదేశించారు. సోమవారం బాసర గోదావరి సందర్శించిన ఆయ న ఐదుగురు యువకులు మృతి చెందిన ప్రదేశాన్ని పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఇంతకంచలు ఏర్పాటు చేయాలని పోలీస్ గస్తీని పెంచాలని, భక్తులకు సూచనలు సలహాలు అందించాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

# ఆటో యూనియన్ నాయకుల ధర్నా

**నస్పూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)** తమకు కేటాయించిన స్థలాన్ని మ రొకరికి ఇచ్చే ప్రయత్నాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ బెల్లంపల్లి ఆటోడ్రై వర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నస్పూర్ లోని కలెక్టరే ట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ అందించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమకు 25 ఏళ్ల కిందట సింగరేణి అధికారులు యూనియన్ కొరకు స్థలాన్ని కేటాయించారన్నారు. ఇంత కాలం ఆ స్థలాన్ని తాము వినియోగిస్తున్నామని, ప్రస్తుతం రెవెన్యూ అధికా రులు ఆ స్థలాన్ని స్వచ్ఛంద సంస్థకు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నా రన్నారు. ఆ భూమిని ఎవరికి ఇవ్వకుండ తమకే కేటాయించి పట్టా ఇవ్వా లని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు రాము కుమార్‌తో పాటు పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.





## 'రాజాసాబ్' టీజర్ గూస్ బంప్స్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న 'ది రాజాసాబ్' టీజర్ వచ్చేసింది. 'సలార్', 'కల్కి' వంటి భారీ చిత్రాల తరువాత పూర్తిగా వినోదాన్ని పంచే పాత్రలో ప్రభాస్ కనిపించబోతున్నారు. చాలా కాలం తర్వాత ప్రభాస్ కామెడీ, లవ్ జానర్ లో నటిస్తున్న సినిమా కావడంతో 'ది రాజా సాబ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మారుతీ దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ హారర్ ఎంటర్టైనర్ మూవీ టీజర్ ను ఈరోజు (జూన్ 16)న ఉదయం 11:30 గంటలకు ఎట్టకేలకు రిలీజ్ చేసారు మేకర్స్. మొత్తం 2 నిమిషాలు 2 సెకన్ల పాటు ఉన్న ఈ టీజర్ ఔట్ అండ్ ఔట్ కామెడీ, వణుకుపుట్టించే విజువల్స్ తో అందరిని ఆకట్టుకుంటుంది. బుజ్జిగాడు తర్వాత ఆ రేంజ్ లో ప్రభాస్ పంచ్ డైలాగ్స్ ఫుల్ ఫన్‌తో అదిరిపోయాయి. టీజర్ లో చూపించిన గ్రాఫిక్స్, విజువల్ ట్రీట్‌తో ఫ్యాన్స్ కి కావాల్సినన్ని ఎలివేషన్స్ ఇచ్చింది మూవీ టీమ్. మొత్తానికి 'ది రాజా సాబ్' సినిమా డిసెంబర్ 5, 2025న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ హారర్ రొమాంటిక్ కామెడీ మూవీలో ప్రభాస్‌ను ఒక రిఫ్రెషింగ్ లుక్ లో చూసేందుకు అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. నవ్విస్తూ, హారర్ కంటెంట్ తో భయపెడుతూ 'ది రాజా సాబ్' మూవీ ఈసారి ప్రభాస్ అభిమానుల్ని ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి! ఇప్పటికైతే రిలీజైన టీజర్ తో ఫుల్ ఖుషీ అవుతున్నారు ప్రభాస్ ఫ్యాన్స్..

## రజినీకాంత్ కోసం కన్నప్ప స్పెషల్ షో..



ఈ నెల 27న విడుదల కానున్న కన్నప్ప మూవీపై సూపర్ స్టార్ రజినీ కాంత్ తన స్టైల్లో రివ్యూ ఇచ్చారు. రజినీకాంత్ కోసం మోహన్ బాబు, విష్ణు నిన్న రాత్రి స్పెషల్ షో వేశారు. సినిమా అనంతరం విష్ణును రజినీకాంత్ గట్టిగా కౌగిలించుకున్నాడు. తనకు సినిమా బాగా నచ్చిందంటూ చెప్పారు. ఈ వివరాలను మంచు విష్ణు తన X ఖాతాలో పోస్ట్ చేశారు. ఇది తనకు మరింత ఉత్సాహం నింపిందన్నారు. రజినీకాంత్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే.. మంచు విష్ణు కన్నప్ప సినిమా విడుదలకు ముందే ఇబ్బందులు ఎదుర్కొంటుంది. సినిమాలో బ్రహ్మణులను అవమానపరిచేలా సీన్లు ఉన్నాయని ఆ వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సినిమాలోని 13 సీన్లు తొలగించే అవకాశం కనపడుతోంది. జూన్ 27న రిలీజ్ చేయాలనుకున్న సినిమా ఆ రోజు చేస్తారా? లేదా మళ్లీ వాయిదా పడుతుందా? అనే సందేహం నెలకొంది. సినిమాలో ఉన్న 13 సీన్లు సమాజంలో అనవసరమైన దృక్పథాలను ప్రదర్శిస్తున్నాయని బ్రహ్మణచైతన్య వేదిక అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సెన్సార్ బోర్డు జోక్యం చేసుకుంది. ఈ సినిమా విడుదలకు ముందు, 13 సీన్లపై 11 మంది సభ్యుల కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. సినిమాకు సంబంధించిన కొన్ని సీన్లు అభ్యంతరకరంగా ఉన్నాయని అభిప్రాయపడింది. వాటిని తొలగించి మళ్లీ ప్రివ్యూ ఇవ్వాలని సూచించింది. దీంతో 13 సీన్లు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాతే కన్నప్ప సినిమాకు అనుమతి ఇవ్వనున్నట్లు సెన్సార్ బోర్డు తెలిపింది. కాగా ఈ సీన్లు తొలగిస్తే సినిమా అర్థవంతంగా ఉంటుందా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఒకవేళ ఆ సీన్లు కీలక సన్నివేశాల సమయంలో వచ్చే అవకాశం ఉంటే ఆ సన్నివేశాలను తిరిగి షూట్ చేయాల్సి ఉంటుంది. దీంతో జూన్ 27న రిలీజ్ చేస్తారా? వాయిదా వేస్తారా? అనేది తేలాల్సి ఉంది.



## బ్యాంకాక్ లో చిల్ అవుతున్న మాళవిక

మాళవిక మోహన్ వెకేషన్ లో చిల్ అవుతోంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ బ్యాంకాక్ లో సేద తీరుతోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను తన సోషల్ మీడియాలో పంచుకుంది. యంగ్ బ్యూటీ మాళవిక ప్రస్తుతం తెలుగు, తమిళ్, మలయాళం సినిమాలతో బిజీగా ఉంది. ఓ వైపు సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు పర్సనల్ లైఫ్ కూడా ఎంజాయ్ చేస్తోంది. ఇటీవలే కార్తీ సరసన సర్దార్ షూట్ పూర్తి చేసుకున్న ఈ బ్యూటీ.. కాస్త ఖాళీ టైం దొరకడంతో వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. బ్యాంకాక్ అందాలను ఆస్వాదిస్తూ చిల్ అవుతోంది బ్యూటీ. ఈ వెకేషన్ కి సంబంధించిన ఫొటోలను తన ఇన్ స్టాలో పంచుకుంది. ప్రస్తుతం మాళవిక తెలుగులో ప్రభాస్ సరసన 'రాజా సాబ్' సినిమాలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా టీజర్ విడుదల కాగా.. ప్రభాస్ తో మాళవిక సీన్స్ నవ్వులు పూయించాయి. 2021లో విడుదలైన 'మాస్టర్ ' సినిమా మాళవికకు ఫుల్ క్రేజ్ తెచ్చిపెట్టింది. రాజాసాబ్ సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇవ్వబోతుంది ఈ మలయాళ కుట్టి. సినిమాల్లో నటనతో పాటుమోడలింగ్, సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటుంది.



## బస్సు స్టీరింగ్ పట్టుకున్న ఫరియా..



యంగ్ బ్యూటీ ఫరియా సోషల్ మీడియాలో మరో స్టన్నింగ్ ఫొటో షూట్ షేర్ చేసింది. బస్సులో ఫొటోలకు ఫోజులిస్తూ గ్లామర్ షో చేసింది ఫారియా. ఈ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి. యంగ్ బ్యూటీ ఫరియా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన అతితక్కువ సమయంలోనే ఫుల్ పాపులారిటీ సంపాదించింది. 'జాతి రత్నాలు' సినిమాతో ఈ అమ్మడు పేరు మారుమోగిపోయింది. ఆ తర్వాత మత్తువదలరా, ఆ ఒక్కటి అడక్కు పలు సినిమాలతో అలరించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ కనిపించే ఈ బ్యూటీ.. తాజాగా మరో గ్లామరస్ ఫొటో షూట్ తో నెటిజన్ల చూపు తిప్పేసుకుంది.వైరైటీగా బస్సులో ఫొటోలకు ఫోజులిచ్చింది ఫరియా. బస్సులో ఈ బ్యూటీ స్టన్నింగ్ ఫోజులు కుర్రాళ్లను ఫిదా చేస్తున్నాయి. ఈ పిక్స్ చూసిన నెటిజన్లు ఫారియా లుక్స్ పై లైకులు వర్షం కురిపిస్తున్నారు. స్టన్నింగ్, సూపర్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఫరియా స్టైలిష్ కాస్ట్యూమ్, ట్రెండీ హెయిర్ స్టైల్ ఆమె లుక్ ని మరింత అందంగా చేశాయి. ఇటీవలే ఫరియా 'మత్తువదలరా' సినిమాకు గామా స్పెషల్ జ్యూరీ మెన్షన్ విభాగంలో గద్దర్ అవార్డు అందుకుంది.

# సింగరేణిలో మునీర్ పేరిట పురస్కారాలు అందజేయాలి



మంచిర్యాల, జూన్ 16 (ప్రభాత సమాచారం)

## రెవల్యూషన్ యూత్ ఆధ్వర్యంలో సింగరేణి సీఎండికి వినతిపత్రం

సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ నేత దివంగత ఎండి మునీర్ విగ్రహాన్ని సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో పాటు, సింగరేణిలో మునీర్ పేరిట పురస్కారాలు అందజేయాలని రెవల్యూషన్ స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు, జర్నలిస్ట్ అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ లు కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని సింగరేణి భవనంలో సింగరేణి సిఎండిఎం బలరాం నాయక్‌కు రివల్యూషన్ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీనియర్ పాత్రికేయులు మునీర్ విగ్రహం ఏర్పాటు, అలాగే గని కార్మికులకు అందించే అవార్డులు మునీర్ పేరిట అందించాలనీ కోరారు. కోల్ బెల్ట్ లో సింగరేణి సంస్థ నిర్వహిస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలతో నల్ల నేలలో నెలకొన్న సామాజిక సమస్యల పై అక్షర రూపం ఇస్తున్న జర్నలిస్టులకు మునీర్ పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు ప్రతి సంవత్సరం అందించాలన్నారు. మునీర్ మృతి సమాజానికి తీరని లోటు అని ఆయన విగ్రహం ఏర్పాటు కోసం త్వరలో కమిటీ ని ఏర్పాటు చేస్తామన్నారు. బండ కింద బ్రతుకులకు బరోసా ఇచ్చిన జర్నలిస్ట్ మృతి నల్ల నేలకు తీరని లోటు అని, సింగరేణి చరిత్రలో ఆయన ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచి ఉంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రవీణ్, సాయి, దీపక్, జాఫర్ లు ఉన్నారు.



## యోగ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
ప్రజలంతా యోగ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 21న నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్‌లో నిర్వహించే యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. యోగ సాధన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనశైలిలో యోగాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా అధికారులు, ఆయుష్, వైద్య ఆరోగ్య విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్తకు ఆరేళ్ల జైలు

నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
భార్యను హత్య చేసిన కేసులో ఓ భర్తకు ఆరేళ్ల జైలు శిక్ష పడింది. బాసర కు చెందిన పాలకర్ సాయినాథ్ ఆవేశంలో కట్టుకున్న భార్యను కిరోసిన్ పోసి తగులబెట్టారు. ఆమె చనిపోతూ మరణ వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసు సాక్ష్యాలను పరిశీలించిన ప్రిన్సిపల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి శ్రీవాణి నిందితుడికి 6 సంవత్సరాల జైలు శిక్ష 2,000 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరన్నారు. నిర్మల్ పోలీసులు ప్రాసిక్యూషన్ సహకారంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష పడేలా చేస్తారన్నారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి కృషి చేస్తున్నారని చెప్పారు. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు, విచారణ అధికారి ఎస్.ఐ తోట మహేష్, డ్యూటీ ఆఫీసర్స్ డల్లు సింగ్ లను ఎస్పీ అభినందించారు.

## శాంతిఖనిపై యోగా క్యాంపు ప్రారంభం

బెల్లంపల్లి, జూన్ 16 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి శాంతిఖని వద్ద యోగా డే సందర్భంగా ఆరు రోజుల పాటు యోగా బూట్ క్యాంప్‌ను నిర్వహించారు. సోమవారం యోగ క్యాంపును శాంతి ఖని డీవై సూపరిడెంట్, ప్రత్యేక యోగ నిపుణులు శ్రీనివాసరాజు ప్రారంభించారు. యోగ శిక్షణ కార్యక్రమంలో శాంతిగని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## రాజకీయ లబ్ధి కోసమే రైతు భరోసా

### ఎమ్మెల్యే హరీష్ బాబు



కాగజ్‌నగర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నవంబర్ 2023 నుంచి నేటి వరకూ నాలుగు విడతల రైతు భరోసాను రైతు సోదరులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ప్రతి విడత రూ.7500 లు చొప్పున రూ.30 వేలు ప్రతి ఎకరానికి ఇవ్వాల్సి ఉండేదని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఇప్పటివరకు మూడు విడతల రైతు భరోసా ఎగ్గొట్టి నాలుగో విడత 6 వేల రూపాయలు నేటి నుంచి రైతుల అకౌంట్లో వేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఇప్పుడు రైతు భరోసాను ప్రకటించిందన్నారు. బీజేపీ పార్టీ తరపున వానాకాలం రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## భీమ్ ఆర్మీ అధ్యక్షుడుగా భగత్ ప్రవీణ్

బోథ్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
భీమ్ ఆర్మీ బోథ్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా భగత్ ప్రవీణ్ ఎన్నికయ్యాడు. ఈ మేరకు సోమవారం నియమాక పత్రాన్ని ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు షేక్ షకీల్ అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు భగత్ ప్రవీణ్ మాట్లాడుతూ... రాజ్యాంగ పరిరక్షనే ధ్యేయంగా ఆజాద్ చంద్రశేఖర్ స్థాపించిన భీమ్ ఆర్మీ సంస్థ తనపైన నమ్మకంతో బోథ్ అసెంబ్లీ అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలే ధ్యేయంగా ముందుకు సాగుతూ భీమ్ ఆర్మీని బలోపేతం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, భీమ్ ఆర్మీ వార్డ్ అధ్యక్షులు రాహుల్, మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ జావిద్ ఖాన్, షారుక్, అర్బజ్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు

ఖానాపూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలు ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయనంద్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిభా రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపి నిచేస్తూ, అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాత్రి 8 గంటలకు ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. సుర్జాపూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తో కలిసి గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్ర పటం ముందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ జంగిలి సరితా శంకర్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేస్తూ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల గంగన్న, గాజుల శ్రీనివాస్, రవి, మమడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సిరికొండ :** మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ఇమామ్, మాధవ్ పటేల్, కిషన్, పటేల్, రంజాన్, లక్ష్మణ్, షేక్ ఇమామ్, సంజీవ్,భారిక్ రావ్, ఇమ్రాన్, హాష్మీ, కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# కలెక్టర్‌గా ఏడాది పూర్తి

### జిల్లా అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
అధికారులందరి సమష్టి కృషితో అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందించడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచుదామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారుల సమక్షంలో కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలన్నారు. ప్రజలకు ప్రభావవంతమైన సేవలందించడమే మన లక్ష్యంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

కుభీర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)
నిగ్వా గ్రామానికి చెందిన వాగ్మారే సాయినాథ్(26) వాగులో దూకి ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్సై కృష్ణా రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రోజు మద్యం తాగి ఇంటికి వస్తుండేవాడు. రోజు మద్యం తాగి రావడం ఏంటని భార్య మంద లించింది. మనస్థాపం చెంది మద్యం మత్తులో గ్రామా వాగులో పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

# టైగర్ జోన్ రద్దు చేయాలి

**చింతలమానేపల్లి, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాను టైగర్ జోన్‌గా ప్రకటిస్తూ జారీ చేసిన జీవో నంబర్ 49ను రద్దు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు చింతలమానేపల్లి, దహెగాం, కౌటాల మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాల యాల్లో బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో నాయకు లు రామన్న, మల్లయ్య, తుకారాం, మురళీ, మోహన్, తిరుపతిగౌడ్ దామోదర్, ధనుంజ య్, రాకేష్, బాపు, సత్యనారాయణ, సంజీవ్, తిరుపతి, గంగాధర్, ప్రదీప్, విజయ్, మోతి రాం, మధుకర్, నరేష్, శంకర్, శ్రీను, సోమయ్య, మహేష్, తిరుపతి, వెంకటేష్, రవీందర్, కిష్టయ్య, నగేష్, మధు, లక్ష్మి, బయక్క, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు పట్టివేత

**వాంకిడి, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా తరలిస్తున్న నకిలీ విత్తనాలను సోమవారం వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బంబార గ్రామ శివారులో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ వైపు ఎంహెచ్ 34 ఏహెచ్ 0391గల బైక్ పై అనుమానాస్పదంగా వస్తున్న మహారాష్ట్ర రాజుర లోని సుకడ్ పల్లికి చెందిన మాడావి మోతిరాం వద్ద తనిఖీ చేయగా 5 కేజీల నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డాయి. దీని విలువ సుమారు 15 వేలు ఉంటుందన్నారు. అదుపులో తీసుకుని విచారిస్తు న్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## బెల్గాం తండాలో
# ఎలుగుబంటి హల్ చల్

**కుభీర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండలం మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న బెల్గాం తండాలో సోమవారం ఎలుగుబంటి హల్చల్ చేసింది. అడ విలో నుంచి రోడ్డుపైకి వచ్చిన ఎలుగుబంటి చూసిన ప్రజలు భయంతో కేకలు వేయడం తో అది తిరిగి సమీపంలోని అడవిలోకి వెళ్లిపోవడంతో గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. అడవి సమీపంలో ఉన్న పంట పొలాల రైతులు ఎక్కడ దాడి చేస్తుందోనని భయపడుతున్నారు.



# కదిలి పాపేశ్వరుడికి జలాభిషేకం

**దిలావర్‌పూర్, జూన్ 16 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ సోమవారం దిలావర్పూర్ మండలం కదిలి పాప హరేశ్వర స్వామి ఆలయంలో జలదిగ్బంధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పూజారులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాదులు నిర్వహించి, స్వామివారిని జలదిగ్బంధనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో భూమయ్య, మాధవరావు పటేల్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



# మెంతులు మొలకలు సహజ సూపర్ ఫుడ్..



మొలకెత్తిన మెంతులు ఆరోగ్యానికి చాలా మేలు చేసే సహజ సూపర్ ఫుడ్. మెంతులు మొలకెత్తడం వల్ల వాటి పోషకాలు మరింత పెరుగుతాయి. ఇది శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ మొలకెత్తిన మెంతులు తీసుకుంటే.. అది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మొలకెత్తిన మెంతులు అధిక మొత్తంలో ఫైబర్ కలిగి ఉంటాయి. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుంది. ఇది మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇంకా వీటితో ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఈ ఆర్టికల్‌లో కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**మొలకెత్తిన మెంతుల ప్రయోజనాలు:**
మెంతి గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మొలకెత్తిన మెంతులు తినడం వల్ల డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మెంతి మొలకలు తాజాదనం, యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఇది ఆకలిని నియంత్రించడంలో, జీవక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెంతుల మొలకలలో ప్రోటీన్, విటమిన్లు ఎ, బి, సి, ఐరన్ ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది జుట్టును బలోపేతం చేయడానికి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది.

మొలకెత్తిన మెంతుల్లో మంచి కాల్షియం, ఐరన్ ఎముకలను బలోపేతం చేస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. మెంతి మొలకలలో యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ప్రకాశవంతంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మొటిమలు, ముడతలు, ఇతర చర్మ సమస్యలను తగ్గిస్తుంది. మెంతులు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఫైటోకెమికల్స్‌ను కలిగి ఉంటాయి. మొలకెత్తిన మెంతులు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మొలకెత్తిన మెంతులు తినడం చాలా సులభం. దీన్ని సలాడ్, సూప్, ఏదైనా రకమైన కూరగాయలలో చేర్చడం ద్వారా తినవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో కూడా దీనిని తినవచ్చు. ఇది శరీరాన్ని తాజాగా ఉంచుతుంది, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# ఆమ్లా లడ్డు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు



ఆమ్లా విటమిన్ సి, ఐరన్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్ల నిధి అంటారు. శీతాకాలంలో శరీరం చలిని ఎదుర్కోవడానికి ఎక్కువ శక్తి, పోషకాలను కోరుతుంది. ఈ సీజన్‌లో ఆమ్లా లడ్డు ఒక గొప్ప ఎంపికగా మారుతుంది. దీనిని లడ్డు రూపంలో తినడం వల్ల రుచి మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. జలుబు, ఇతర కాలానుగుణ వ్యాధులను నివారించడానికి ఉసిరి లడ్డును తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఆమ్లా లడ్డు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం.

**ఆమ్లా లడ్డు వలన ప్రయోజనాలు:**
కొందరిలో చర్మం, జుట్టు పొడిబారుతాయి. ఆమ్లాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా, జుట్టును బలంగా చేస్తాయి. ఆమ్లా లడ్డును రోజూ తినడం వల్ల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు రాలడం సమస్య తగ్గుతుంది. ఆమ్లా లడ్డులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జిడ్డుగల ఆహారం తర్వాత కడుపును శుభ్రంగా ఉంచడానికి ఇది ఒక సహజ నివారణ. శరీరాన్ని వెచ్చగా, శక్తివంతంగా ఉంచడానికి ఆమ్లా లడ్డు ఒక అద్భుతమైన ఎంపిక.ఇందులో సహజ చక్కెరలు, పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఉసిరి లడ్డులో చక్కెరకు బదులుగా బెల్లం లేదా చక్కెర లేని పదార్థాలను ఉపయోగిస్తే.. అది దయాబెటిక్ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉసిరి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉసిరిలో కాల్షియం, ఇనుము ఉంటాయి. ఇవి ఎముకలను బలపరుస్తాయి. ఎముకలలో నొప్పి, బలహీనత అనిపిస్తే.. ఉసిరి లడ్డు తినడం వల్ల ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# చెరకు రసంలో నల్ల ఉప్పు కలిపి తాగితే ప్రయోజనాలు తెలుసా..?



వేసవి కాలంలో శరీరం దాహం, అలసటతో ఇబ్బంది పడుతుండగా.. చెరకు రసం ఒక అద్భుతమైన సహజ నివారణ. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కానీ దానికి కొద్దిగా నల్ల ఉప్పు కలిపితే దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. ఆయుర్వేదంలో జీర్ణక్రియను మెరుగుపరిచే అంశాలలో నల్ల ఉప్పు ఒకటిగా చెబుతారు. చెరకు రసంతో కలిపితే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం వంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో ఇది సహాయపడుతుంది. చెరకు రసంలో నల్ల ఉప్పు వేసి తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఈ ఆర్టికల్‌లో కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**చెరకు రసం యొక్క ప్రయోజనాలు:**
చెరకు రసం కాలేయానికి సహజ టానిక్‌గా పనిచేస్తుంది. దీనికి నల్ల ఉప్పును కలపటం వల్ల కాలేయం శుభ్రత, పనితీరు రెండూ మెరుగుపడతాయి. కామెర్లు వంటి వ్యాధులలో కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. చెరకు రసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. నల్ల ఉప్పు శరీరం దానిలోని ఖనిజాలను సరిగ్గా గ్రహించడానికి సహాయపడుతుంది. తద్వారా రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.నల్ల ఉప్పులో సోడియం తక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది సురక్షితమైనదిగా చెబుతారు. చెరకు రసంతో కలిపి తీసుకున్నప్పుడు.. ఇది శరీరంలో సోడియంపొటాషియం సమతుల్యతను కాపాడుతుంది, రక్తపోటును నియంత్రిస్తుంది. ఒక గ్లాసు తాజా చెరకు రసంలో అర టీస్పూన్ నల్ల ఉప్పు కలిపి బాగా కలపాలి. శరీరానికి శక్తి అవసరమైనప్పుడు ఉదయం లేదా మధ్యాహ్నం దీనిని తీసుకోవాలి. చల్లదనాన్ని కాపాడుకోవడానికి దానికి పుదీనా ఆకులు లేదా కొన్ని చుక్కల నిమ్మకాయను కూడా కలపవచ్చు.



# ఇంట్లో కొబ్బరి బర్ఫీని ఎలా తయారు చేసుకోవాలి?

కొబ్బరి బర్ఫీ అనేది రుచికరమైన, సరళమైన డెజర్ట్. దీనిని ముఖ్యంగా పండుగలలో తయారు చేస్తారు. ఇంట్లో కొబ్బరి బర్ఫీ చేయడానికి.. కొన్ని పదార్థాలు అవసరం. అంతేకాదు ఈ కొబ్బరి బర్ఫీని తయారు చేయడానికి సులభమైన మార్గాలు ఉన్నాయి. వాటి గురించి కొన్ని విషయాలు ఈ ఆర్టికల్‌లో తెలుసుందాం.

**కొబ్బరి బర్ఫీ రెసిపీ:**
వాటి కోసం ఎండు కొబ్బరి తురుము, కండెన్స్‌డ్ మిల్క్, కప్పు చక్కెర, టీస్పూన్ ఏలకుల పొడి, నెయ్యి అవసరం ఉంటుంది. ముందుగా, నాన్‌స్టిక్ పాన్, కడహిలోనెయ్యి వేసి వేడి చేయాలి. ఇప్పుడు పాన్‌లో తురిమిన ఎండు కొబ్బరిని వేసి.. మీడియం మంట మీద 23 నిమిషాలు తేలికగా వేయించాలి. తద్వారా కొబ్బరి సువాసన వస్తుంది. తరువాత కండెన్స్‌డ్ మిల్క్, చక్కెర వేసి బాగా కలిపి మీడియం మంట మీద ఉడికించాలి. మిశ్రమం కాలిపోకుండా ఉండేలా కలుపుతూ ఉండాలి. మిశ్రమం చిక్కగా మారడం ప్రారంభించి.. కొబ్బరి, పాలు బాగా కలిసినప్పుడు.. దానికి ఏలకుల పొడి వేసి బాగా కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని మరికొంత సమయం ఉడకనివ్వాలి. అది పూర్తిగా చిక్కబడి పాన్ వైపులా వదిలివేయడం ప్రారంభించే వరకు. ఒక ట్రే లేదా ప్లేట్ మీద కొంచెం నెయ్యి రాసి, తయారు చేసిన మిశ్రమాన్ని దానిలో పోసి, ఒక చెంచాతో విస్తరించి. అది చదునుగా అయ్యేలా చేయాలి. ఇప్పుడు దానిని 12 గంటలు చల్లబరచండి. అంతే బర్ఫీ పూర్తిగా చల్లారిన తర్వాత దానిని చిన్న ముక్కలుగా కోయాలి.

# రోజూ పచ్చి కొబ్బరి తింటే ఏమవుతుంది?



జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల కారణంగా అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. అటువంటి సమయంలో సరైన ఆహారంపై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. పచ్చి కొబ్బరి తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని తినడం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఒక నెల పాటు పచ్చి కొబ్బరి తినడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో ఈ ఆర్టికల్‌లో కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**పచ్చి కొబ్బరి తింటే కలిగే ప్రయోజనాలు:**
పచ్చి కొబ్బరి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. ఇది ముఖ్యంగా బిజీగా ఉండే వారికి లేదా క్రీడలపై ఆసక్తి ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. పచ్చి కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం, ఇతర కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పచ్చి కొబ్బరిలో సహజ యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి బలపడుతుంది. వ్యాధులను నివారిస్తుంది.

పచ్చి కొబ్బరి తినడం వల్ల చర్మం, జుట్టు నాణ్యత కూడా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మం, జుట్టుకు పోషణను అందిస్తాయి. పచ్చి కొబ్బరిని సమతుల్య పరిమాణంలో తినడం వల్ల బరువు తగ్గవచ్చు. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది అతిగా తినకుండా ఉండటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.





















## ఘనంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

# జన్మదిన వేడుకలు











